# సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి : టిటిడి ఈవో జె.శ్యామల రావు

### ప్రత్యేక యూట్యూబ్ చానెల్‌లో ఒకే చోట అన్నమయ్య సంకీర్తనలు



**తిరుమల పెన్ పవర్ మే 29 :** సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేలా ప్రణాళికలు తయారు చేయాలని టిటిడి ఈవో జె శ్యామల రావు ఆదేశించారు. తిరుపతి శ్రీ పద్మావతీ గెస్ట్ హౌస్‌లోని సమావేశ మందిరంలో హెచ్‌డి పిపి, శ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్ట్, శ్రీ వేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్, పబ్లికేషన్, పురాణ ఇతిహాస ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్, ఎపిక్ స్టడీస్, తదితర ప్రాజెక్ట్ అధికారులతో గురువారం టిటిడి ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, భగవద్గీత సారాంశాన్ని పిల్లలు, యువతకు అర్థవంతంగా, సరళంగా ఉండేలా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భగవద్గీతలోని ముఖ్యమైన ఘట్టాలను సరళతరంగా, సులంభగా ఉండేలా కార్టూన్, వీడియోల రూపంలో అందిస్తే మంచి ఫలితాలు తరువాయి 5లో..

# పెన్ పవర్


## వై.ఎస్.ఆర్. కడప

## అన్నమయ్య జిల్లా

# గండికోటను పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతాం

### గండికోట పరిశీలనలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని





**కడప పెన్ పవర్ మే 29 :** "గండికోట ను ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లోని గండికోటకు సుమారు 78 కోట్ల పర్యాటక శాఖ నిధులను కేటాయించాం." అని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారితో కలిసి పెమ్మసాని గండికోట ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. శిథిలమైన నిర్మాణాలను, అద్భుతమైన శిల్పకళ నైపుణ్యాన్ని పరిశీలించిన ఆయన ఈ ప్రాంతాన్ని మరో గ్రాండ్ కెన్యాన్‌గా పర్యాటక అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. "జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి, జమ్మలమడుగు ప్రాంతీయులకు, గండికోట స్థానికులకు ముందుగా నా కృతజ్ఞతలు. శ్రీకృష్ణదేవరాయలు హయాంలో భారతదేశం మొత్తంపై దండయాత్రలు జరిగినా గండికోటను మాత్రం శత్రువులు చేదించలేకపోయారు. దాదాపు 200 ఏళ్లకు పైగా మనవాళ్ళు ఈ కోటను, విజయనగర సామ్రాజ్యాన్ని తరువాయి 4లో..



# డ్రోన్స్ సాంకేతికతను వినియోగించుకోండి

### జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ మే 29 :** వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు తరువాయి 5లో..

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు : జిల్లా కలెక్టర్



**చిత్తూరు, పెన్ పవర్ మే 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు జూన్ 01, 2025 నుండి ఆగస్టు 31,2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా గురువారం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం మే 31,2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జూన్ 01,2025 నుండి ఆగస్టు 31,2025 వరకు అక్రిడేషన్ పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ మరియు డిఎంఏసి చైర్మన్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

# టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్‌కు అండగా...

### - మంత్రి సవిత, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



**కడప పెన్ పవర్ మే 29 :** విద్యుద్ఘాతానికి గురైన టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డిని అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. నగరంలోని ఓ ప్రైవేటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ కుమార్ ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి తరువాయి 4లో..

# జగన్నాథ గట్టుపై ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పెన్ పవర్ మే 29 :** జగన్నాథ గట్టుపై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీకి, ఐఐటీడిఎమ్‌కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లను ఆదేశించారు.

సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈను ఆదేశించారు. అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం, దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

### క్రికెట్‌తో పాటు అన్ని క్రీడా పోటీలు నిర్వహించాలి - చిత్తూర్ ప్రీమియర్ లీగ్ 2025 - క్రికెట్ టి 20 విజేత హైపియర్ ఇన్ స్పోర్ట్స్ జట్టు




**తిరుపతి, పెన్ పవర్ మే 29 :** ప్రతి ఒక్కరు ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎస్ వి తారకరామ స్టేడియం నందు ఈ నెల 23 నుండి 29 వరకు నిర్వహించిన మెగా చిత్తూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టి 20 లీగ్ 2025 విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈనెల 23 నుండి 29 వరకు 7 రోజుల పాటు మంచి వాతావరణం లో క్రికెట్ పోటీలు నిర్వహించడం, అందులో 5 జట్లు పాల్గొనడం జరిగిందన్నారు. క్రికెట్ తో పాటుగా అన్ని క్రీడా రంగాల్లో టోర్నమెంటులు జిల్లాలో ఎక్కువగా నిర్వహించాలని తరువాయి 5లో..

# యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్‌పై ప్రత్యేక దృష్టి

### - ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపట్టాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ మే 29 :** యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికాలను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి యోగాంధ్రపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు, అడ్మిన్ సెక్రటరీలు, ఉపాధి హామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు దఫాలుగా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపడుతున్న యోగాంధ్ర క్యాంపెయిన్ లో రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. యోగాంధ్ర ఇంటింటి సర్వే చేయడం, ప్రజలు అందరూ యోగా చేసేలా అవగాహన కల్పించడం చేయాలన్నారు. జిల్లాలో 24 లక్షల మంది ప్రజలు ఉండగా, ఇప్పటివరకు 6 లక్షల వరకు ఇంటింటి సర్వే చేయడం జరిగిందని, అయితే యోగా రిజిస్ట్రేషన్స్ తక్కువ ఉన్నాయని, మరిన్ని చేపట్టాలన్నారు. యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలన్నారు. యోగాంధ్ర సర్వేని కొనసాగించాలని, ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపట్టాలని, ఇంటింటి సర్వేలోనే ఎక్కువ రిజిస్ట్రేషన్స్ చేపట్టాలన్నారు. అధికారులు కష్టపడి పని చేయాలన్నారు. మండల వారీగా వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. జూన్ 21వ తేదీన యోగాడేని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. శుక్రవారం గ్రామస్థాయిలో ట్రైలర్లకు శిక్షణ నిర్వహించాలన్నారు. యోగా ట్రైనర్స్ రిజిస్ట్రేషన్స్, వెరిఫికేషన్ కూడా చేపట్టాలన్నారు. ఉపాధి కూలీలను కూడా రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా, మండల, క్షేత్రస్థాయి అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాని ముందంజలో నిలపాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, జిఎస్డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, హెూమియో డాక్టర్ లాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం









**తిరుపతి పెన్ పవర్ మే 29 :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాలు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం 6.45 గంటలకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీ గోవింద రాజస్వామివారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు.

అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ముని కృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు ఏపీ శ్రీనివాస దీక్షితులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

# పథకాలు సంఘ సభ్యులకు చేరువ కావాలి

### - చిత్తూరు డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి



**చిత్తూరు పెన్ పవర్ మే 29 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలన్నీ స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు చేరువ కావాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని వీటిని సంఘ సభ్యులు క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు చొరవ చూపాలన్నారు .జిల్లాలో లక్ష మంది సంఘ సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ లక్ష్యాన్ని అధికమించాలంటే సంఘాల్లో పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అర్హత ఉన్న సంఘ సభ్యులను ముందుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెల 30 వేల మంది మహిళలను గుర్తిస్తే లక్ష్యాలను అధిగమించే అవకాశం ఉందన్నారు. ఇందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో వెదురు, మునగ పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని., ఇందుకోసం ఏడు మండలాలను గుర్తించడం తరువాయి 4లో..

## గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తి కావాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, పెన్ పవర్ మే 29 :** ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పిల్డ్ విజిట్ చేసి యాక్టివ్ బెనిఫిషియారీలతో మాట్లాడి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి పై గృహ నిర్మాణ సంస్థ పిడి, ఈఈలు, డిఈలు, ఈఎలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పిల్డ్ విజిట్ చేసి యాక్టివ్ బెనిఫిషియారీల తో మాట్లాడి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకునేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కు గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సంక్రాంగా విధులు నిర్వహించాని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కు సోకాస్ నోటీసులు ఇవ్వాలని పి డి ని ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ,ఋణాల మంజూరు పై అవగాహన కల్పించి వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంబించి పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో సమన్వయం చేసుకొని గృహ నిర్మాణ సంస్థ అధికారు పనిచేయాలని ఆదేశించారు.గృహ నిర్మాణాల లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి అయిన గృహాలకు సంబంధించి ఎఫ్ టి ఓ జనరేట్ చేసిన బిల్లుల చెల్లింపు పూర్తి చేయాలని పిడిని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గృహ నిర్మాణ సంస్థ ఇంచార్జి పిడి. గోపాల్ నాయక్, ఈఈలు, డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మెప్మా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్



**అనంతపురం, పెన్ పవర్ మే 29 :** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం మెప్మా శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ ను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నిర్వహించారు. ముందుగా మెప్మా శాఖకు సంబంధించిన ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ల బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరగగా, మెప్మా పిడి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థలో జిల్లాలోని గ్రంథాలయ సిబ్బంది యొక్క సాధారణ బదిలీల విషయమై కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. లైబ్రేరియన్ గ్రేడ్ 3, రికార్డ్ అసిస్టెంట్ మరియు కార్యాలయ సహాయకుల బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ ను జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.


## అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, పెన్ పవర్ మే 29 :** అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను జాయింట్ కలెక్టర్ మరియు అహుడ వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. గురువారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో కోఆపరేటివ్ సొసైటి వారి స్థలం, కోర్టు రోడ్ లో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ స్థలం మరియు గుత్తి రోడ్డులో తడకలేరు బ్రిడ్జిని ఆనుకొని ఉన్న 7 ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అహుడ ప్రతిపాదించిన అధునాతన స్విమ్మింగ్ పూల్ కోసం రాజీవ్ చిల్డ్రన్ పార్కును అనుకుని ఉన్న స్థలమును, కోర్టు రోడ్డు మొదటిలోని ఎన్హెచ్-42 బ్రిడ్జ్ కింద ఖాళీ స్థలంలో అహుడ ప్రతిపాదించిన అధునాతన మహిళా టాయిలెట్ కాంప్లెక్స్ స్థలాన్ని జాయింట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**విజయవాడ పెన్ పవర్ మే 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల తెలియజేశారు.

## సమైక్యతా ర్యాలీని జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి /పెన్ పవర్/ ప్రతినిధి/ మే 29 :** దేశ సమగ్రతను కాపాడుకునేందుకు ఈ నెల 31వ తేదీన వామపక్ష పార్టీలు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ, ప్రజా సంఘాలు చేపట్టనున్న సమైక్యతా ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో గురువారం వావపక్ష పార్టీలు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ, ప్రజా సంఘాలు నాయకుల ఆధ్వర్యంలో సమైక్యతా ర్యాలీ కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఉగ్రవాదం నశించాలి. మతోన్మాదాన్ని పారదోలాలి.. దేశ సమగ్రతను కాపాడుకోవాలి అన్న నినాదంతో పట్టణ నాలుగు మాడ వీధుల్లో భారీ ర్యాలీ ఉంటుందని పుల్లయ్య తెలిపారు. సమైక్యవాదులంతా ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పాస్టర్ సుందర్రాజు, పాస్టర్ ఆంబ్రోస్, లాల్ బాషా, మీర్జావలి, అన్వర్ బాషా, సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కోసం విత్తనాలు, ఎరువులను సిద్ధంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, పెన్ పవర్ మే 29 :** ఖరీఫ్ - 2025 సీజన్ కోసం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం బుక్కరాయ సముద్రం మండలంలోని దెయ్యాలకుంట పల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖరీఫ్ సన్నద్ధతపై జిల్లా, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ కోసం అవసరమైన విత్తనాల కేటాయింపును మండలాల వారీగా చేపట్టాలన్నారు. ఆయా మండలాలకు సరిపడే విత్తనం అందుబాటులో ఉంచాలని, తక్కువ విత్తనం వస్తే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుసెనగను కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సక్రమంగా పంపిణీ జరగాలన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎరువులను పంపిణీ చేయాలని, పంపిణీ అయ్యాక తక్కువ వస్తే మరో దఫా అడగాలని అధికారులను ఆదేశించారు.

ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాల్లో పేమెంట్ ని 100 శాతం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లిస్తే ఎలాంటి దుర్వినియోగం జరగదన్నారు. విత్తన శుద్ధిని వేగవంతం చేయాలని, విత్తన శుద్ధి కేంద్రాలపై సూపర్ విజన్ పెట్టాలని ఆదేశించారు. విత్తన పంపిణీపై రోజు మానిటర్ చేయాలన్నారు. అన్నిచోట్ల విత్తనాలను సిద్ధంగా ఉంచేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అధికారులు సక్రమంగా అమలు చేయాలన్నారు. తాను ఎవరికీ తెలియకుండా గ్రౌండ్ రియాలిటీ కోసం తనిఖీలకు వస్తున్నామని, ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏం ఆదేశాలు వచ్చాయి దానిని సక్రమంగా అమలు చేయాలని, ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో జరుగుతోందా తనిఖీ చేసేందుకు తాము వెళుతున్నామన్నారు. తాను వ్యవసాయ కార్యాలయాలకు వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు వారు బాగా పని చేస్తే 25 శాతం పని చేసినట్లని, కిందిస్థాయి అధికారులి, సిబ్బందితో కూడా పని చేయించాలన్నారు. మండల అధికారులు గ్రామస్థాయి అధికారులు ఎలా పని చేస్తున్నారో చూడాలన్నారు. సైలెంట్ గా వచ్చి రియాలిటీ చెక్ చేస్తామని, మరుసటి రోజు దానికి సరిపడా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు వచ్చిన చోటికి వెళ్తామన్నారు. అధికారులు నిబంధనలు ఫాలో కావాలని, ఇచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలను చక్కగా పరిష్కారం చేయాలని చెప్పామని, క్షేత్రస్థాయిలో దానిని అమలు చేయాలన్నారు. బాగా చేసిన అధికారులను సన్మానం చేస్తామని, ప్రశంసలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడపలో వెల్లువెత్తిన పసుపు చైతన్యం

### శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి





**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ /ప్రతినిధి /మే 29 :** శ్రీకాళహస్తి నుంచి మహానాడుకు వేలాదిగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలు మరియు నాయకులకు పబ్బాపురంలో సాదరంగా స్వాగతం పలికి వారితో కలిసి మహానాడులో పాల్గొనడం జరిగింది. దేవుని గడపగా చెప్పుకునే కడప నగర శివార్లలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న, మహానాడును చారిత్రాత్మకం చేసే దిశగా మూడవ రోజు లక్షల మంది హాజరయ్యే భారీ బహిరంగ సభ కోసం నవ చైతన్యంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు తటస్థులు తరలివెళ్ళారని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, పిలుపునిచ్చిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ తరపున నిర్వహించే ఏ కార్యక్రమానికైనా తెలుగుదేశం పార్టీ అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి ప్రభంజనంలా పోటెత్తడాన్ని గుర్తు చేసుకుంటూ, అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి కూడా వేలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతోంది. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న మహానాడు 2025 లో మూడవ రోజు నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొని, తెలుగుదేశం పార్టీ అధినేత సందేశం వినడం కోసం శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు వేకువజామున ఆరు గంటల కల్లా సుమారు 120 బస్సులలో, 150 కార్లలో మరియు అందుబాటులో ఉన్న ఇతర రవాణా మార్గాలలో కూడా సుమారు పదివేల పైచిలుకు తెలుగుతల్లి ముద్దు బిడ్డలు తరలి వెళ్ళడం చారిత్రాత్మకం అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## అందుబాటులోకి నేషనల్ హైవే 205పై నిర్మించబడిన త్రీ లైన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి



**తిరుపతి పెన్ పవర్ మే 29 :** తిరుపతి,మే29: NHAI తిరుపతి బైపాస్‌లో NH-205 పై అదనపు 3-లేన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసింది. తద్వారా చెన్నై-తిరుపతి & నాయుడుపేట-చిత్తూరు విభాగాల మధ్య అనుసంధానం మెరుగుపడింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారు ఎన్హెచ్ఎఐ అధికారులు, రైల్వే అధికారులు, తదితరులతో సమర్థమైన అనుసరింపుల ఫలితంగా సదరు పనులు పూర్తి అయ్యాయి. తిరుపతి-జాతీయ రహదారి 205 (NH-205) పై కిలోమీటర్ 293/155 వద్ద, పూడి మరియు రెణిగుంటా స్టేషన్ల మధ్య రైల్వే లైన్‌ను దాటే అదనపు 3-లేన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణం పూర్తయ్యినట్లు ప్రకటించడానికి ఎన్‌హెఐ సంతోషిస్తోంది. ఈ కొత్తగా నిర్మించిన బ్రిడ్జి, రెణిగుంటా-చెన్నై విభాగాన్ని కిలోమీటర్ 132/16-18 వద్ద అనుసంధానిస్తుంది మరియు ఇప్పుడు వాహనాల ట్రాఫిక్‌కు తెరవబడింది, ఇది ప్రాంతీయ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే గొప్ప మైలురాయిని సూచిస్తుంది. మనం చెప్పుకోవాలంటే, చెన్నై-తిరుపతి మరియు నాయుడుపేట-చిత్తూరు రోడ్డు విభాగాలు అనేక సంవత్సరాలుగా ట్రాఫిక్ జాం సమస్యతో సతమతం అయ్యాయి. ఎందుకంటే తిరుపతి బైపాస్‌పై కేవలం ఒకే 2-లేన్ ఇరుకైన ROW ఉన్న ROB ఉన్నది, ఇది పెరుగుతున్న ట్రాఫిక్‌ను నిర్వహించడానికి అనవసరం. రేణిగుంటలో ఉన్న 2-లేన్ ROB, రోజుకు సుమారు 30,000 ప్యాసెంజర్ కార్ యూనిట్స్ కు (PCU) సేవలందిస్తున్నది, ఇది చెన్నై-తిరుపతి మరియు నాయుడుపేట-చిత్తూరు ట్రాఫిక్‌తో పాటు తిరుపతి స్థానిక ట్రాఫిక్‌కు పెద్ద సవాలుగా మారింది. 2010లో NHAI మరో వైపు 3-లేన్ ROB నిర్మాణం ప్రారంభించడంతోపాటు, ఈ ప్రాజెక్టు ఆలస్యాలను ఎదుర్కొంది మరియు మొదటి కాంట్రాక్టర్ ద్వారా పూర్తి చేయబడలేదు. అయితే, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి ఉన్న తక్షణ అవసరాన్ని గుర్తించిన NHAI 2023లో మరోసారి కాంట్రాక్ట్‌ను మంజూరు చేసింది, ప్రాజెక్ట్ పూర్తి కావడానికి జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులతో సహా NHAI చేసిన తీవ్ర అనుసరింపుల అనంతరం ఈ మౌలిక సదుపాయం అభివృద్ధి చెన్నై-తిరుపతి రోడ్డు (NH-71) పై ట్రాఫిక్ మెరుగుపరచడానికి చాలా సహాయపడుతొంది, ఇది తమిళనాడు రాజధాని చెన్నైని, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిని అనుసంధానించే ప్రధాన రవాణా రాహదారి. కొత్తగా పూర్తి అయిన 3-లేన్ ROB ఈ వేగంగా, ఫ్రీ-ఫ్లో రవాణాను నిర్ధారించే ఈ హైవే విభాగంపై ట్రాఫిక్ జామ్‌లను ఎక్కువగా తొలగించడానికి, ప్రయాణికులకు, సరుకు రవాణాకు సజావుగా వేగవంతమైన, సమర్థమైన మార్గాన్ని అందిస్తుంది



## మహానాడుకు బయలుదేరిన తెలుగుదేశం నేతలు



**రేణిగుంట/పెన్ పవర్/ మే 29 :** శ్రీకాళహస్తి నియోజవర్గం రేణిగుంట పట్టణం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కడపలో జరుగునున్న మహానాడు కార్యక్రమానికి బస్సులలో బయలుదేరారు. రేణిగుంట తెలుగుదేశం నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా తెలుగుదేశం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తూ టీడీపీ ఏర్పడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ఎన్టీఆర్ అధికారంలోకి రావటం చారిత్రక విశేషమన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌లు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ కడపకు బయలుదేరి వెళ్లారు.

## పథకాలు సంఘ సభ్యులకు చేరువ కావాలి

(3వ పేజీ తరువాయి) జరిగిందఅన్నారు. ఈ మండలాల్లో వెదురు, మునగ వల్ల జరిగే ప్రయోజనాలు ఆర్థిక లాభాల పై సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మొబైల్ వ్యాన్ ద్వారా రైతుల పండించిన తాజా కూరగాయలు, సంఘ సభ్యులు చిరుధాన్యాలతో తయారుచేసిన తినుబండారాలు, చిరుధాన్యాలను ప్రజల వద్దకే తీసుకెళ్లి విక్రయించే కార్యక్రమాన్ని తవణంపల్లి మండలంలో చేపట్టడం జరిగిందని, ఈ మొబైల్ వ్యాన్ ద్వారా విక్రయాలు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే సంఘాలు ఆర్థిక లావాదేవీలపై ఎక్కడ అక్రమాల చోటు చేసుకోకుండా చూడాలన్నారు. సంఘాల ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకోవాలన్నారు.వచ్చే నెలలో జరిగే జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీపీఎం రవి, ఏపీఎంలు హేమ, సుబ్బారెడ్డి, మధు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్‌కు అండగా...



(3వ పేజీ తరువాయి) వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుమారుడు విద్యుత్ షాక్‌కు గురికావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లిని మంత్రి సవిత ఓదార్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మూడ్రోజుల కిందట తన ఇంటిపై టీడీపీ జెండా కడుతుండగా, కిరణ్ కుమార్ విద్యుద్ఘాతానికి గురయ్యాడని మంత్రి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. తక్షణమే వెళ్లి కార్యకర్తను పరామర్శించాలని లోకేశ్ ఆదేశించినట్లు మంత్రి సవిత తెలిపారు. విద్యుద్ఘాతం వల్ల కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రస్తుతం కిరణ్ కుమార్ కు మెరుగైన వైద్యమందిస్తున్నామన్నారు. ఇంకా అవసరమైతే మరింత వైద్య సేవల కోసం వేరే ఆసుపత్రికి తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ,పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గండికోటను అద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

(3వ పేజీ తరువాయి) కాపాడారు. అందులో ప్రధాన పాత్ర పోషించిన చీఫ్ కమాండర్ పెమ్మసాని రామలింగ నాయుడు గారు కవచంలా నిలబడ్డారు. 1350వ సంవత్సరం నుంచి 1550వ సంవత్సరం వరకు అనేకమంది ఈ గండికోటను శత్రు దుర్భేద్య కోటగా నిర్మించడంతో పాటు పాలించారు. విజయనగర సామ్రాజ్య యుద్ధాలలో మెలకువలు తెలిసిన సైనికులను తయారు చేయడంలోను, సైనిక శిక్షణ ఇవ్వడంలోనూ ఈ ప్రాంతం పేరుగాంచింది. శత్రువు కోట లోపలకు అడుగు పెట్టడానికి వీలు లేకుండా అప్పట్లోనే అద్భుతమైన ఆర్కిటెక్చర్ తో ఈ కట్టడాలు నిర్మించారు. బహుమనీ సుల్తాన్లు సైతం కోటలోకి వచ్చేందుకు రెండు - మూడు నెలలు ప్రయత్నించి చివరకు చేతగాక విషం పెట్టి గండికోట నాయకులను చంపారు. అప్పుడు మాత్రమే ఈ కోటను చేజిక్కించుకోగలిగారు. శ్రీకృష్ణదేవరాయలు అనంతరం ఇక్కడి కట్టడాలు బాగా పాడుబడ్డాయి. ఇంతటి ఘన చరిత్ర, మన భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నాతోపాటు ఎన్నారై టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి జయరాం గారు కూడా ఉన్నారు. మేమిరువురం కలిసి ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలను సందర్శించాము. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కూడా ఇలాగే ఉంటుంది. కానీ అక్కడ గ్రాండ్ కెన్యా న్ కి గండికోటలో లాగా నది ప్రవాహం ఉండదు. ప్రకృతి అద్భుత నిర్మితమైనటువంటి కొండలు ఉన్నటువంటి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయవచ్చు. ఈ ప్రాంతం మా పూర్వీకుల కు చెందినది కాబట్టి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశాము. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ. 78 కోట్ల నిధులను గండికోట అభివృద్ధి కోసం కేటాయింపు చేసుకున్నాము. కాంట్రాక్ట్ టెండర్లని తుది దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే గారు కూడా చొరచూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీకృష్ణదేవరాయలు 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి సహకరిస్తుంది అనడానికి ఇదే నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి గారు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి అసలు ఏం చేశారు? పర్యాటకపరంగా కూడా కనీసం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. రాయలసీమ ప్రజలు అందరూ ఇది గుర్తుపెట్టుకుని కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తున్నాను." అని మాట్లాడారు. ఈ పరిశీలనలో స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి : టిటిడి ఈవో జె.శ్యామల రావు

**(మొదటి పేజీ తరువాయి)** వస్తాయన్నారు. హిందూ ధర్మం విశిష్టత, ధార్మిక, ఆధ్యాత్మిక, మానవీయత, నైతిక విలువల గురించి యువతకు తెలియజెప్పేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మత మార్పిడులకు అడ్డుకట్ట వేసేలా ధార్మిక కార్యక్రమాలను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులలో దైవభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ, ఉమ్మడి కుటుంబవ్యవస్థ తదితర అంశాలపై యువతకు శిక్షణ ఇచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు. భజన మందిరాలు ఇప్పటి వరకు ఎన్ని పూర్తి అయ్యాయి, చివరి దశలో ఎన్ని ఉన్నాయో సమగ్ర నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హిందూ ధార్మిక ప్రచార పరిషత్ ద్వారా ఇప్పటి వరకు అమలు చేసిన కార్యక్రమాలను సమీక్షించుకుని మరింత నాణ్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విధంగా, ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలను అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ధార్మిక కార్యక్రమాల నిర్వాహకులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేలా ఇప్పటి నుంచే సంబంధిత ప్రతినిధులతో మాట్లాడాలని కోరారు. పచ్చదనాన్ని మరింత పెంచేలా శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరిగి వెళ్లే భక్తుల ద్వారా గ్రీనరీని ప్రోత్సహించే విధంగా 'శ్రీవారి వన నిధి' ద్వారా ఒక మొక్కను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు.

**ప్రత్యేక యూ ట్యూబ్ చానెల్ లో ఒకే చోట అన్నమయ్య సంకీర్తనలు**

శ్రీవేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్ పనితీరును టిటిడి ఈవో సమీక్షించారు. టిటిడి వెబ్ సైట్ లోని ప్రత్యేక యూ ట్యూబ్ చానెల్ లో తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తలను అన్నింటినీ ఒకే చోట ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య సంకీర్తనలలో ఇప్పటికే బాగా పాపులర్ అయిన వాటిని ముందుగా పొందు పరిచి, దశల వారీగా అన్ని సంకీర్తనలను అందులో పొందుపరచాలని సూచించారు. కొత్త సంకీర్తలు బాగా పాపులర్ అయ్యేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. అన్నమయ్య 32 వేల సంకీర్తనలలో 14, 932 సంకీర్తలు లభ్యమయ్యాయి. అందులో ఇప్పటి వరకు ఎన్ని సంకీర్తనలను రికార్డు చేశారు, ఇంకా ఎన్ని రికార్డు చేయాల్సి ఉంది, అన్నమయ్య కీర్తనల ప్రత్యేక వెబ్ పేజీలో ఎన్ని సంకీర్తనలు అప్ లోడ్ చేశారు, ఇంకా ఎన్ని చేయాల్సి వుందో సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం టిటిడి పబ్లికేషన్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. టిటిడి ముద్రించిన అన్ని పుస్తకాలు టిటిడి బుక్ స్టాల్స్ లో లభ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలకు, యువతకు అర్థవంతంగా, సులభతరంగా ఉండేలా కథనాలు రాసి ముద్రించాలన్నారు. ఇప్పటి వరకు టిటిడి ఎన్ని పుస్తకాలను ముద్రించింది, టిటిడి ఈ బుక్స్‌లో ఎన్నింటిని అప్ లోడ్ చేశారో వివరాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విశేష ఆదరణ పొందిన పుస్తకాలను ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, డిపిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, ప్రత్యేక అధికారి రాజగోపాల్, అడిషనల్ సెక్రటరీ రామ్ గోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, డైరెక్టర్ లత, దాస సాహిత్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ బీఆర్ రామానంద తీర్థాచార్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## డ్రోన్స్ సాంకేతికతను వినియోగించుకోండి

**(మొదటి పేజీ తరువాయి)** అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవెత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవెత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పీటిసి, జెడ్పీటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**(మొదటి పేజీ తరువాయి)** చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారికి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి ఆటల పోటీలలో పాల్గొనడం ఎంతయినా అవసరమైనదని తెలిపారు. చాలా చక్కగా ప్రతిభ కనబరిచిన ఫైనల్ విజేతలైన హైపియర్ ఇన్ స్పోర్ట్స్ జట్టు మరియు పాయ్ వైస్ రాయ్ ఇరుజట్ల కు అభినందనలు తెలిపారు. అలాగే మూడవ విజేత అయిన ఆదిత్య గ్రూపు వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. మెదటి విజేతకు రెండు లక్షలు, రెండో విజేతకు ఒక లక్ష. మూడో విజేతకు యాభై వేలు రూపాయలు అందిచడం జరిగింది. అనంతరం విజేతలైన విన్నర్, రన్నర్ జట్లు సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజేతలకు మెమెంటోస్, ట్రోఫీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపియల్ అధ్యక్షులు విజయకుమార్, మున్సిపల్ కార్పొరేటర్. నరసింహాచరి, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, స్పాన్సర్స్, క్రికెట్ క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "పర్యాటక ప్రదేశాలలో యోగాభ్యాసం"

కడప, పెన్ పవర్ మే 29 : యోగాంధ్ర 2025లో భాగంగా, "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే నినాదంతో వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో యోగాభ్యాసం నిర్వహిస్తున్నట్లు.. జిల్లా పర్యటక శాఖ ఇంచార్జి అధికారి సురేష్ కుమార్ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుంది.

**కార్యక్రమ వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:**

1. మే 30, 2025: ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో, దక్షిణ ద్వారము ఉద్యానవనం
2. జూన్ 5, 2025: సిద్దవటం కోట వద్ద
3. జూన్ 12, 2025: శిల్పారామంలో
4. జూన్ 18, 2025: గండికోట కోట/లోయ వద్ద

ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

## టీడీపీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక.. చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ప్రతినిధి మే 29 :** కడప మహా నాడు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి శ్రీకాళ హస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుభా కాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరినీ యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ : జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ మే 29 :** ఆరోగ్య సంరక్షణ కు ప్రతి ఒక్కరికి తమ దినచర్యలో యోగాను బాగంగా చేయాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరినీ యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగరపాలక కమీషనర్ ఎన్. మౌర్యలతో కలసి యోగాంధ్ర-2025 కార్యక్రమాల నిర్వహణ, యోగాంధ్ర యాప్ నందు ప్రజల రిజిస్ట్రేషన్స్ నమోదు పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగ పై అవగాహన పెంచేందుకు యోగాంధ్ర కార్యక్రమం కొనసాగిస్తున్నామని ఇందులో భాగంగా మండల,గ్రామస్థాయి వరకు అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని, ఇందులో అందరు ప్రజలకు యోగ సాధనపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ నమోదు చేయించి యోగను ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం చేయాలని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో ప్రజాప్రతిధులను భాగస్వామ్యం చేసి యోగాంధ్ర కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన మాస్టర్ ట్రైనర్ల ద్వారా ట్రైనర్ లకు మే 31 వరకు శిక్షణ ఇస్తున్నామని అనంతరం వీరు ప్రజలకు యోగా పై శిక్షణ అందించనున్నారని తెలిపారు. జూన్ 21 నాటికి ప్రతీ ఒక్కరు యోగ పై అవగాహన కలిగి, సాధన చేసే విధంగా ఉండాలని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో వివిద పోటీల నిర్వహణ బాగా జరిగేలా డి. ఈ. ఓ. చర్యలు తీసుకోవాలని తెలిపారు. యోగాంధ్ర యాప్ నందు జిల్లాలో పది లక్షల మంది ప్రజల నమోదు లక్ష్యం ఉండగా ప్రస్తుతం వరకు కేవలం 1 లక్షా 30 వేల మందిని మాత్రమే రిజిస్ట్రేషన్ జరిగాయని తక్కువగా ఉందని, ప్రజలకు యోగాపై అవగాహనను పెంచి రిజిస్ట్రేషన్స్ నమోదు పెంచేందుకు గ్రామ, మండల, నియోజకవర్గ , జిల్లా స్థాయిలో సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్కూల్స్ నందు నిర్వహించే యోగా కార్యక్రమాలో విద్యార్థులు అధికంగా పాల్గొనే చేయాలని, వీరికి పోస్టర్స్, షార్ట్ ఫిల్మ్స్, క్విజ్ వంటి పోటీలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యా సంస్థలలో ప్రతి రోజు ఒక గంట సేపు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జూ పార్క్ నందు నేడు యోగా కార్యక్రమాలు చక్కగా నిర్వహించడం జరిగిందని అదే విధంగా చంద్రగిరి , శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, తిరుమల ప్రాంతాలలో నిర్దేశించుకున్న తేదీలలో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నారాయణవనం, ఏర్పేడు, తడ, వాకాడు మండలాలలో యోగాంధ్ర యాప్ నందు ప్రజల నమోదు తక్కువ ఉందని పెంచేందుకు ఎంపిడిఓ లు చర్యలు తీసుకుని నమోదు శాతం పెంచాలని తెలిపారు. తిరుపతి నగరపాలక కమీషనర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా నగరపాలక పరిధిలో పోటీ కార్యక్రమాలు బాగా నిర్వహిస్తున్నామని అదే విధంగా 1 లక్ష మంది రిజిస్ట్రేషన్స్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ కు వివిద జిల్లా అధికారులు, ఆర్డీ టూరిజం డా. రమణ ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు సచివాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇవ్వడం నేర్చుకో... చట్టాల ద్వారా, బోధనల ద్వారా మార్పురాదు : భీమిరెడ్డి రామిరెడ్డి



**కడప పెన్ పవర్ మే 29 :** "ఈవిధమైన జీవన విధానాన్ని , ఉపద్రవ పరిస్థితినీ,హృదయం విదారకంగా తయారైన నేటి సమాజాన్ని సరిదిద్దాలంటే,చట్టాల ద్వారా గాని, బోధనల ద్వారా గాని మార్పు రాదు " అని గురుదేవులు చెప్పారు.ఇది సరైనదని ఇంత వరకూ హృదయం చెప్పినదాంట్లో మార్పు రానంత వరకూ, హృదయం వినిపించే అంతర్వాణిని అంగీకరించే సంసిద్ధత కలగనంతవరకూ, కొండపైనుంచి వేగంగా ,మరింత వేగంగా దొర్లుకుంటూ పోయే కారు లాగే ఉంటుంది మన పరిస్థితి.అలా వెళ్ళడం మన వినాశనానికే.అంతర్వాణి అని మనం చెప్పుకునే దాని గొంతు దాదాపుగా మూగపోయిందని గుర్తించడం వలన,హృదయ ప్రవృత్తులను మెరుగు పరచడం ద్వారా, హృదయాన్ని శుభ్రపరచడం ద్వారా మాత్రమే మనం పయనించాల్సిన దిశలో మార్పు వస్తుందని తెలుసుకుంటాం.దీనినే సహజమార్గమనే యోగప్రక్రియ ద్వారా చేయడానికి ప్రయత్నిస్తున్నాం. దానిని మళ్ళీ వెలుపలికి తీసుకువచ్చి, మన జీవితాన్ని ముందుకు నడిపేందుకు ఒక చక్కని సాధనంగా దానిని తయారుచెయ్యాలంటే, దానికి ఒకేఒక మార్గం ఉంది.హృదయాన్ని నిర్మలీకరణ చెయ్యాలి.అంతకంతకూ అది చెప్పేది వినాలి.నీవు ఎలా వెళ్ళాలని హృదయం కోరుకుంటుందో, ఆవిధంగా మీ జీవితాలను నడుపుకోవాలి.ప్రారంభంలో ఇది చాలా భయాన్ని కలిగించే అంశం.మీ ప్రస్తుత జీవిత సత్యాన్ని మిమ్మల్ని గుర్తించమని ముందుగా అది మిమ్మల్ని గద్దించి అడుగుతుంది. దేవుని ముందుగానీ,చర్చిలోనో మీరు చేసిన పాపాలను ఒప్పుకొమ్మని అది అడుగదు.మిమ్మల్ని మీరు కొరడాలతో కొట్టుకుని, మిమ్మల్ని మీరే బాధించుకునే అవసరాన్ని అది తెప్పించదు. ఎందుకంటే ఎలాంటి శారీరక బాధలూ మీ హృదయాన్ని సరిదిద్ద లేవు. అదే నిజమైతే జైళ్ళలో వుండే ఖైదీలు యోగులై ఉండేవారు. ఎవడైనా జైలుకు వెళ్ళినప్పుడు ఏపరిస్థితిలో ఉన్నాడో,జైలు నుండి విడుదలై వచ్చేటప్పటి అతని స్థితి. అంతకంటే చాలా హీనంగా ఉంటుంది.కానీ నిజం నుండి తప్పించుకోలేవు.చాలామంది ఎందుకు భయపడతారంటే తాము తమ డబ్బును తక్షణమే వదిలివేయాల్సి వస్తుందనీ,మంచి బట్టల్ని పారేయాల్సి వస్తుందనీ,కారును అమ్మేయాల్సి వస్తుందనీ,అన్నీ ఇలాంటి విషయాలు గురించే ఆలోచిస్తారు కాబట్టే వారు భయపడతారు.

**సశేషం. పెన్ పవర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి. రాయలసీమ కోఆర్డినేటర్. కడప**

## "కమలాపురం, జమ్మలమడుగు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల విజిట్"




**కడప పెన్ పవర్ మే 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితిని, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని, ప్రొద్దుటూరు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూర సబ్ జైలుల సూపరెంటెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.



## పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పోరాటాలను కొనసాగిస్తాం : సిపియం




**అనంతపురం పెన్ పవర్ మే 29 :** పుచ్చలపల్లి సుందరయ్య, 40వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాశక్తి నగర్ కాలనీ వారు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముత్తుజా అధ్యక్షత వహించాగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ గారు, జిల్లా కార్యదర్శి నల్లప్ప గారు, నగర కార్యదర్శి రామిరెడ్డి గారు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేంద్ర గారు, పాల్గొని వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య గారు చనిపోయి 40 సంవత్సరాలు అవుతున్న నేటికీ అయనను దేశమంతా స్మరించు కుంటున్నామంటే, ప్రజల కోసం ఆయన చూపించిన మార్గం,చేసిన త్యాగం, పోరాటాలు గుర్తుచుకోదగినవి. విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలని, కులవివక్ష, అంటరానితనం పోవాలని, దున్నే వాడికే భూమి కావాలని, వ్యవసాయ కూలీలకు కూలి పెంచాలని, కార్మికులకు హక్కులు వుండాలని, చెప్పడమే కాకుండా వాటి కోసం ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధి ఎలా ఉండాలో ఆచరణలో చూపిన వ్యక్తి. సైకిల్ పైన ఢిల్లీ వరకు పార్లమెంటుకు వెళ్లిన నాయకుడు. ఆయన మార్గంలోనే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపైన వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని,స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలనీ,ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, వాటికోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, సిపియం వార్డు మెంబరు అదేమ్మ,నగరకార్యదర్శివర్గ సభ్యులు, గోపాల్, ప్రకాష్, ఇర్ఫాన్, వలి,నగర కమిటీ సభ్యులు, బుల్లె రాజు, వెంకటేష్,ఎన్టీఆర్ శ్రీనివాసులు, బాలు,జీవ, లతీఫ్, ఎర్రిస్వామి, ఆది, లక్ష్మీనరసమ్మ, లక్ష్మీనారాయణ,ప్రసాద్, ప్రజాశక్తి నగర్ శాఖ సభ్యులు శ్రీనివాసులు, గోపాల్, ఖాదర్, అల్లాభకాష్, గౌసు, నరేంద్ర, నీలాంబరి, తదితరులు పాల్గొన్నారు.

## 'సబ్సిడీ లోన్లను సద్వినియోగం చేసుకోవాలి'



**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి/ మే 29 :** మైనార్టీల కోసం ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 50% సబ్సిడీ లోన్లను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మైనార్టీ నాయకుడు షాకీర్ అలీ కోరారు. శ్రీకాళహస్తిలో ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం మైనార్టీల పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు.

## మహానాడుకు బయలుదేరిన టిడిపి నేతలు



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 29 :** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండగ మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు మూడవ రోజు అయిన గురువారం మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడుపేట నుండి కడప మహానాడుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ, మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం మధుసూదన్ రెడ్డి, డాక్టర్ దారా అంకయ్య, నెలవల రాజేష్,అవధానం సుధీర్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావును కలిసిన పేట టిడిపి నేతలు




**నాయుడుపేట,పెన్ పవర్ ప్రతినిధి, మే 29 :** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిరదవాడ నారాయణ, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు,మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లాం రవి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యం కృష్ణారెడ్డి మహాదేవనాయుడు ఉన్నారు.

## తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఇద్దరు ఆత్మహత్య



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 29 :** తిరుపతి జిల్లా నాయుడుపేటలో హెూటల్ అమరావతి బోర్డింగ్&లాడ్జింగ్‌లో... యువజంట ఆత్మహత్యకు పాల్పడింది. దొరవారి సత్రం మండలం కుప్పారెడ్డి పాలెం గ్రామానికి చెందిన జమ్మల. సుబ్రహ్మణ్యం. అదే గ్రామానికి చెందిన. దేవత శిరీషలు ఈరోజు మధ్యాహ్నం 1:00 సమయంలో.. హెూటల్ అమరావతి గదిలో ఆత్మహత్య సుబ్రహ్మణ్యం గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకోగా శిరీష ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.. వివాహేతర సంబంధమే ప్రధాన కారణం తెలుస్తుంది. సుబ్రహ్మణ్యంకు మరో మహిళతో వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. అలాగే శిరీషకు కూడా మరో వ్యక్తితో వివాహం జరిగి భర్తతో విడిపోయినట్లు తెలుస్తుంది.

## నిత్యం యోగాతో ఆరోగ్యం...



**చెన్నూరు పెన్ పవర్ మే 29 :** క్రమం తప్పకుండా నిత్యం యోగా చేయడంతో శరీరం అలసట చెందదని చెన్నూరు ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో యోగా ట్రైనర్స్ కి ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిత్యం యోగాను సాధన చేయడంతో అనారోగ్యం దరిచేరదన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2న శ్రీకాళహస్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 29 :** సూపర్-6 పథకాలను అమలు చేయాలని కోరుతూ జూన్ 2న శ్రీకాళహస్తి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని సీపీఐ నాయకుడు గోపి వెల్లడించారు. ధర్నా పోస్టర్లను ఆయన గురువారం విడుదల చేశారు. అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చారుశీల, మునిచందు పాల్గొన్నారు.

# 30 న పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మెగా యోగా కాంపెయిన్ : జిల్లా కలెక్టర్



**చిత్తూరు, పెన్ పవర్ మే 29 :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న చిత్తూరు ప్రశాంత్ నగర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు మెగా యోగా కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా యోగ కాంపెయిన్ ఉ.6:30 గంటల నుండి ఉ.8:00 గంటల వరకు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొనడం జరుగుతుందన్నారు.

# హస్తకల, కలంకారి కళాకారులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మాధవమాల హస్తకళలను అభివృద్ధి చేస్తాం - హస్తకల బొమ్మలను లేపాక్షి ద్వారా విక్రయించేందుకు తగిన చర్యలు : జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్







**తిరుపతి పెన్ పవర్ మే 29 :** హస్త కళ,కలంకారి కళాకారులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని, హస్తకళా బొమ్మలను లేపాక్షి ద్వారా విక్రయించేందుకు తగిన చర్యలు తీసుకొంటామని మాధవమాల నందు హస్త కళా,కలంకారి క్లస్టర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హస్త కళల కేంద్రాన్ని సందర్శించడం, చెక్క బొమ్మల తయారీ హస్తకలల ను, కలంకారి వారు చేస్తున్న విధానాన్ని తెలిపారు. వారికి టెక్నాలజీ ఉపయోగించి యంత్రాల ద్వారా బొమ్మలు తయారు చేస్తే కోర్ స్కిల్ పోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం చేతి వృత్తి చేస్తున్న వారికి టూల్ కిట్స్ అందజేస్తామని తెలిపారు. వారి గుర్తింపునకు తగిన గుర్తింపు కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లేపాక్షి వారితో మాట్లాడి ధరలు పెంచేందుకు తీసుకుంటామన్నారు. బ్యాంకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి రుణ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ మాట్లాడి సహకారం అందిస్తానన్నారు. కర్లపూడి గ్రామంలోని కళాకారులకు మోటార్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇల్లు లేని కళాకారులకు మూడు సెంట్లు భూమిని కేటాయించుటకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

త్వరలో హస్త కళాకారులు మరియు బ్యాంకు అధికారులతో కలసి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శోభనబాబు, డిఆర్‌డిఏఏపిడి









పరిశీలించడం జరిగినదని, వారు చేస్తున్న విధానం, నైపుణ్యం గురించి తెలుసుకోవడంతో పాటు శ్రీ బాలాజీ వుడ్ కార్వింగ్ ఆర్టిజన్ మ్యూచువల్ ఏఇడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారి ద్వారా వారికి కావలసిన సదుపాయాలు మరియు వసతులు పై చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకోని వారికి ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. తిరుపతి జిల్లాలో హ్యాండీ క్రాఫ్ట్ హబ్ గా మాధవ మాలలో జరుగుతున్న వారి కలలకు దేశ, రాష్ట్ర స్థాయి గుర్తింపు ఉందని పథకాలతో రాయితీ రుణాలను అనుసంధానిస్తా మన్నారు. కొయ్యి బొమ్మల తయారీదారులకు రా మెటీరియల్ నిల్వ చేసుకునేందుకు డిపో ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. నిజమైన కళాకారులకు డ్వాక్రా బజార్లో ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేసుకొనుటకు ప్రాధాన్యత ఇస్తామని, ఎయిర్ పోర్ట్ నందు షాపు ఏర్పాటుకు ఎయిర్ పోర్ట్ అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తామన్నారు. తిరుమలలో షాపులు ఏర్పాటుకు, టీటీడీ కళ్యాణ మండపా లలో నామినల్ రేటుకి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకొనుటకు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోతో పి. ప్రభావతి, జిల్లా జీవనోపాదుల అధికారి టి. ధనంజయ రెడ్డి, తహసీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యమ్మ, గ్రామ సర్పంచ్ కరీముల్లా, ఏరియా కోఆర్డినేటర్ వనజాక్షి, ఎస్వీఈపి ఏపిఎం దూర్వాసులు నాయుడు. ఏపి ఎం కోమల, హస్తకళల సెక్రెటరీ దశరదాచారి, శ్రీ బాలాజీ వుడ్ కార్వింగ్ ఆర్టిజన్ మ్యూచువల్ ఎయిర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు టి లోకనాథ ఆచారి, సెక్రెటరీ రాజా చారి, సీఈవో కృష్ణమూర్తి హస్త, కలంకారి కళాకారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ సిబ్బంది అందరికీ అభినందనలు : కలెక్టర్



**తిరుపతి, పెన్ పవర్, మే 29 :** తిరుపతి ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెట్టిల్మెంట్ ట్రైనీల అవుట్ గోయింగ్ బ్యాచ్ కోసం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.ఎస్‌వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటగా డిజిఆర్ శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించి, రక్షణ సిబ్బంది అందరికీ అభినందనలని మరియు హాస్పిటాలిటీ మరియు టూరిజం రంగంలో వారికి గొప్ప రెండవ కెరీర్‌ను కోరుకుంటున్నానన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్ (డిజిఆర్) లక్ష్యాలు మరియు లక్ష్యాలకు దోహదపడటానికి ఇండియన్ క్యులినరీ ఇన్‌స్టిట్యూట్ తిరుపతి చేసిన కృషిని కూడా ఆయన ప్రశంసించారు. ఒక మాజీ సైనికుడి కొడుకుగా రక్షణ సిబ్బందికి తన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అనంతరం ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ సందర్శనలో భాగంగా సందర్భంగా, కలెక్టర్ అన్ని వంటశాలలు/ప్రయోగశాలలను సందర్శించి, ఇన్స్టిట్యూట్ ఆవరణంలో ఒక మొక్కను నాటారు. డాక్టర్ ఎం.తిరులోగచందర్ ఇన్స్టిట్యూట్, అందించే కోర్సులు మరియు హాస్పిటాలిటీ మరియు టూరిజం పరిశ్రమలో విద్యార్థులకు అవకాశాల గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సిబ్బంది డాక్టర్ ఎం.తిరులోగచందర్, డాక్టర్ లోప్టే దౌలత్రావు, చల్లేశ్వర్ రావు, విష్ణు ప్రియా దేవి, నిర్మల్ శర్మ, మధుసూధన రాజు, బాబు మరియు ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు/డిజిఆర్ శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి నాయుడు, ముని రామయ్య



**శ్రీకాళహస్తి / పెన్ పవర్ /ప్రతినిధి /మే 29 :** కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం భాగంగా టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి నాయుడు, ముని రామయ్య, శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కడపలో జరుగుతున్న మూడో రోజు మహానాడు కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లు ఎస్.వి నాయుడు, ముని రామయ్య ఆధ్వర్యంలో నాలుగు నియోజకవర్గాల నుంచి భారీ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, మహానాడు కార్యక్రమానికి బయలుదేరారు. ఈ మహానాడు కార్యక్రమానికి నాలుగు నియోజకవర్గాల మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వినటమే కాదు, స్పందించటం కూడా తెలుసు

- ఏనాడూ జరగనిది ఇప్పుడు సాధ్యం
- జట్కా అసోసియేషన్ సమస్యపై మంత్రి సత్యకుమార్ దృష్టి



**ధర్మవరం, పెన్ పవర్ మే 29 :** ధర్మవరం టౌన్ ఫ్రూట్స్ మార్కెట్‌లో గత కొన్ని దశాబ్దాలుగా నిలిచిపోయిన జట్కా పుల్లర్స్ అసోసియేషన్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కార దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సమస్యలకు చురుకైన స్పందన ఇస్తున్నదానికి ఇది మరో ఉదాహరణగా నిలుస్తుంది. గత పాలకుల పాలనలో, ముఖ్యంగా గత 97 ఏళ్లుగా ఈ అసోసియేషన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమయ్యే సూచనలు కనపడక, అసోసియేషన్ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వారి బాధను బయటపెట్టుతూ ధర్మవరం ఎన్డీయే కార్యాలయాన్ని ఆశ్రయించారు. వారి వినతులను గమనించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, తక్షణమే మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి సంబంధిత శాఖా అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ %-% జట్కా పుల్లర్స్ అసోసియేషన్ సమస్య డికేడ్స్ నుంచి పరిష్కారానికి నోచుకోలేదు. కానీ ఇప్పుడు సత్యకుమార్ గారు ఉన్నారు. ఆయన్ను ఆశ్రయించిన వారి ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.

# పట్టణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యం-మురుగు కాలువల శుభ్రత..

- ధర్మవరం టౌన్‌లో కాలువల పూడికతీత పనులు ప్రారంభం - మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు చర్యలు





**ధర్మవరం పెన్ పవర్ 29 :** ధర్మవరం టౌన్‌లో గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతిగల పరిపాలన కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమై, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితిని సవాలుగా తీసుకున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ నియోజకవర్గానికి నాయకత్వం వహిస్తున్న సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మునిసిపాలిటీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా టౌన్‌లోని ప్రధాన కాలువలలో పూడికతీత (సిల్ట్ క్లియరెన్స్) పనులు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రారంభించబడ్డాయి.

ఈ కార్యక్రమాన్ని నేడు మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారు, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గారు, ఇతర మునిసిపల్ అధికారులు కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, పురానికమైన కాలువలు శుభ్రంగా లేకపోవడం వల్లే ప్రతి వర్షాకాలంలో నీటి నిల్వలు, చెత్త పోకడలు, మురికి ప్రవాహం వంటి సమస్యలు ఉద్భవిస్తున్నాయి. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఈ డ్రైనేజీ శుద్ధి పనులను అత్యవసరంగా చేపట్టడం జరిగింది.

పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడం మా ప్రధాన లక్ష్యం. ఇటీవల కాలంలో మంత్రి సత్యకుమార్ గారి నాయకత్వంలో ధర్మవరం పట్టణంలో అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. ఈ పూడికతీత పనులు కూడా ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన చర్యల్లో ఒక భాగమని మునిసిపల్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ధర్మవరం పట్టణాన్ని శుభ్రమైన, ఆరోగ్యకరమైన నివాస ప్రాంతంగా మార్చే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, సిబ్బంది, జూటూరు వెంకటేష్ పాల్గొన్నారు.

# మానవతా సంస్థ హరి బాబుకు సన్మానం..




**కడప పెన్ పవర్ మే 29 :** నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో మానవత సంస్థ ఆఫీస్ నందు బాపట్ల మానవతా సంస్థ డైరెక్టర్ శ్రీ హరి బాబు ని కడప పట్టణ శాఖ వారు శాలువా, మెమొంటోతో సత్కరించడం జరిగింది. వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బాపట్లలో మానవతా సంస్థ ఏర్పడడానికి ముఖ్య కారకులు హరిబాబు గారని వారి కృషి వల్ల బాపట్ల ప్రజలకు మానవతా సమస్త సేవలు అందుతున్నాయని తెలియజేయడం జరిగినది. వారి సేవలు ఇంకా ఎక్కువగా బాపట్ల ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. హరిబాబు గారు కడప మానవతా సంస్థ వారు సత్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. మీరు చేసిన సత్కారం ఎన్నటికీ మరువలేనని మీ అభిమానాలు నా మీద ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను. బాపట్లలో మానవతా సంస్థ అభివృద్ధికై నా శాయ శక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు ఎం.రామచంద్రారెడ్డి డైరెక్టర్స్, డాక్టర్ అవటాల రామాంజుల రెడ్డి, రాటాల గోపి, ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు లేవాకు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సూళ్లూరుపేట /పెన్ పవర్/మే 29 :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుండి బైక్ పై వెళుతూ సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్లో ఉన్న వ్యక్తిని నెల్లూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న మినీ లారీ ఢీ కొట్టడం తో ఆ వ్యక్తి ఎగిరి డివైడర్ పై పడి వ్యక్తి తలకి తీవ్ర గాయాలు కావడం తో సమాచారం అందుకున్న సూళ్లూరుపేట పోలీసులు హుటా హుటిన 108 సిబ్బంది క్షతగాత్రుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు క్షతగాత్రుడు వేనాడు సమీపంలోని మూల గ్రామానికి చెందిన గూటం చిన్నయ్యగా గుర్తించారు సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో చిన్నయ్య మృతి చెందినట్లు సమాచారం మేరకు ప్రమాదం అనంతరం స్వతహాగా పోలీసులకు లొంగిపోయిన లారీ డ్రైవర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సూళ్లూరుపేట ఎస్ ఐ బ్రహ్మ నాయుడు తెలియజేశారు.

# చిత్తూరుఎమ్మెల్యేఆధ్వర్యంలో 50 బస్సులు 110 కార్లు 10.మినీ బస్సులు మహానాడుకు





**చిత్తూరు/పెన్ పవర్/మే 29 :** కడపలో జరిగే టిడిపి మహా నాడుకి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు నుండి50 బస్సులు. 110 కార్లు పది మినీ బస్సులు.బయలుదేరి వెళ్లాయి. చుడచైర్మన్ కటారి హేమలత. జిజేఎం ట్రస్ట్ అధినేత చెన్నకేశవులు నాయుడుటిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ.సీనియర్ నాయకుడు చంద్ర ప్రకాష్ లు నాయకులు కేక్ కట్ చేసి జండా ఊపి వాహనాలను కడపకు పంపించారు. చిత్తూరు జిల్లాలోని అత్యధికంగా కార్యకర్తలకు వాహనాలు ఏర్పాటు చేసిన ఘనత చిత్తూరు ఎమ్మెల్యే కి దక్కింది. మహానాడుకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు టిడిపి మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు

# పూతలపట్టు నుండి మహానాడుకి బయలుదేరిన టిడిపి కార్యకర్తల బృందం



పూతలపట్టు/పెన్ పవర్/మే 29 : కడపలో జరిగే మహానాడు కి మూడవరోజు పూతలపట్టు మండలం పోటుకనుమ నుండి తెలుగు దేశం పార్టీనాయకులు, కార్యకర్తలుగురువారంమండల ఎస్సీసెల్ అధ్యక్షుడు సుబ్బరాజుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. పూతలపట్టు నియోజకవర్గం టిడిపి సీనియర్నాయకులు నాగరాజుల నాయుడు పార్టీజెండా ఊఏి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపాళ్యం నాగేంద్రబాబు, చెంగల రాయులు, అంజి, వెంకటకృష్ణయ్య,శరత్ బాబు, ధనంజయ్, భాస్కర్, చందు తదితరులు

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి : విద్యార్థి సంఘాల డిమాండ్



**కడప పెన్ పవర్ మే 29 :** జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు దోపిడీని అరికట్టాలని, వెంటనే జిల్లాల్లో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులో నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ శంషుద్దీన్ గారికి విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్, పి.ఎస్.యూ అధ్యక్ష కార్యదర్శిలు సుబ్బరాయుడు, నరేంద్ర వై.ఎస్.ఆర్.యూ జిల్లా అధ్యక్షులు సాయి దత్త, మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు నియంత్రణ చట్టం అమలు నోచుకోకపోవడం వల్ల జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులతోపిడిని కొనసాగిస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తూ నిషేధిత పేర్లతో ప్రచారం చేస్తూ, అక్రమ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఈ టెక్నో, కాన్సెప్ట్, ఐఐటి, సైనిక్, పబ్లిక్ వంటి పేర్లతో బహిరంగంగా ప్లెక్సీలు వేసుకొని ప్రచారం నిర్వహిస్తూ వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు.



తెలుగుదేశం పార్టీ మహానాడు బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పెద్దాయన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం ఇంచార్జ్ నరసింహారెడ్డి కుమారుడు కమలాపురం యువ ఎమ్మెల్యే, మన ప్రియతమ నాయకులు కృష్ణ చైతన్య రెడ్డి